2. నిన్నుఁ గాపాడు వాఁ డెన్నఁడును గున్కఁడు = పన్ను గ నిశ్రాయేల్ గా – పాడు వాఁడు కున్కఁడు ॥కొండల॥

3. నీకు యెహోవాయే – నిజముగాఁ గాపగు = నీ కుడిప్రక్కను బ్రభుం డు – నీకు నీడగా నగుఁ ॥కొండల॥

4. ధాత్రిఁ బగు లెండ దెబ్బ – రాత్రి వెన్నల దెబ్బయే = మాత్ర మైనను నిన్ను – మార్కొనంగఁ జాలవు ॥కొండల॥

5. ఏ యపాయమును రా – నీయకుండ నా యెహోవ = పాయక నినుఁ గాచును నీ – ప్రాణముఁ గాపాడును ॥కొండల॥

6. మోదంబుతో నిది – మొదలుకొని నిత్యమున్ = నీదు రాక పోకలందు – నిను యెహోవా కాచును ॥కొండల॥

7. జనక కుమారాత్మకును – ఘనత మహిమ కల్గును = మును పిపుడెల్లప్పుడు యుగ – ముల కగుఁ గా కామేన్ ॥కొండల॥

–మల్లెల దావీదు

## 413 యేసు తోడైయున్నఁ జాలును

రా – బిలహరి తా–త్రిపుట

నీవు తోడై యున్నఁజాలు – యేసు – నిత్యము నాకది మేలు = నీవు ధరణినుండు – నీచపాపుల నెల్లఁగావఁ బ్రేమ వచ్చి – ఘన ప్రాణ మిడినట్టి ॥నీవు॥

1. నినుఁ బోలు రక్షకుం డేడి – క్రీస్తు – ననుఁ బోలు పాతకుం డేడి = నిను నమ్ము వారలకు – నీ వొసఁగుచుందువు – తనరఁ పాపక్షమ – దయచేత నిలలోన॥నీవు॥

2. నీ పాటి బలవంతుఁ డేడి – ప్రభు – నాపాటి దుర్బలుం డేడి = కాపాడు చుందువు – కలకాలమును నీవు –నీ పాద సేవకుల – నీనేర్పురంజిల్ల ॥నీవు॥

3. నీవంటి యుపకారి యేడి – కర్త – నావంటి కడు దీనుఁ డేడి = జీవుల కును గల్గు – జీవంబు లిచ్చుచు – జీవాధారము లొసఁగి – జీవులఁ బ్రోచెడి ॥నీవు॥



4. నీవంటి ధనవంతుఁడేడి – యేసు – నా వంటి ధనహీనుఁ డేడి = ప్రోవులై యున్నవి – యీవులు నీయందు – నీవువాని నొసంగి నిరతంబు ననుఁ గావు ॥నీవు॥

– పులిపాక జగన్నాథము

## 414 యేసుని ప్రేమ

రా – ముఖారి తా–ఆది

నీవే నా ప్రియుఁడవు – యేసు ప్రభు – నీవే నా యొడయుఁడవు = నీవే యనాది – దేవ పుత్రుండవు – నీవే లోక మెల్ల – నేర్పుగఁ జేసితివి ॥నీవే॥

1. పరమందు నీకుండు – పరమభాగ్యంబులు – నరకాయత్తుఁడ నైన – నా కొరకు విడిచితివి ॥నీవే॥

2. నీవే ననుఁ బ్రోవ – నెనరు నేతెంచి – నీవొలుక బోసితివి – నీ నల్ల సిలువపై ॥నీవే॥

3. నేనెవరిఁ బ్రేమింతు – నీ కంటె లోకమున – నే నెపుడు మరువను – నీ ప్రేమ నాకర్త ॥నీవే॥

4. నీ సేవ నేఁ గోరి – నిన్నే ప్రతిపరతు – నీ సేవకుఁడ నైన – నే నెట్లు నిను విడుతు ॥నీవే॥

5. సకలంబు నేలెడి – చక్కని రాజవు – సకలాధికారంబు – చక్కఁగం చేయుదువు ॥నీవే॥

6. నీ సేవకుల నెల్ల – నేర్పుగా నేలెదవు నీ సేవకులు పొంద – నిత్య సహాయంబు ॥నీవే॥

– పులిపాక జగన్నాథము

## 415 దేవుని నాశ్రయించుట

రా – కాపి తా–ఆది

ఓ దేవా నన్నుఁ బ్రోవ – నీదె భార మయ్య రావే ॥యో దేవా॥

1. స్వామి స్వామి యన నా భారం – ప్రేమఁ జూపను నీ భారం = పామరుఁ డ నన నా భారం – పాపిం బ్రోవను నీ భారం ॥బో దేవా॥